తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

30 మే 2026

సంపుటి 03

సంచిక 229

పేజీలు 9

వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




## వరి ధాన్యం కొనుగోళ్లలో "తెలంగాణ అగ్రస్థానం"

- అరవై లక్షల టన్నుల కొనుగోలు
- రైతుల ఖాతాల్లో చెల్లింపులు
- దేశానికి ధాన్య భాండాగారం
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 29తరంగాలు: యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో జరుగుతున్న మొత్తం ధాన్యం కొనుగోళ్లలో ప్రస్తుతం సుమారు 60 శాతం తెలంగాణ నుంచే జరుగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీజన్ ముగిసే నాటికి ఈ వాటా 75 శాతానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడులో 11 నుంచి 12 లక్షల మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రలో 3 లక్షల మెట్రిక్ టన్నులు, కేరళలో సుమారు 2 లక్షల

➤ మిగతా 2వ పేజిలో..

# మూడు నెలల్లో తీర్పు తప్పనిసరి

- తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన
- తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన
- బెయిల్ కేసుల్లో వెంటనే తీర్పు ఇవ్వాలని ఆదేశం
- పిటిషనర్లకు త్వరగా న్యాయం అందించాలన్న సూచన

న్యూఢిల్లీ, 29 మే తరంగాలు: దేశంలోని హైకోర్టులు కేసుల విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసి దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా గరిష్టంగా మూడు నెలల్లోగా తుది తీర్పును వెల్లడించాలని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పుల ఆలస్యం కారణంగా పిటిషనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, న్యాయం ఆలస్యమైతే దాని ప్రభావం ప్రజల హక్కులపై పడుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం వెలువడిన ఆదేశాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని హైకోర్టులకు వర్తిస్తాయని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి సభ్యులుగా ఉన్న ధర్మాసనం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన తేదీ నుంచి గరిష్టంగా మూడు నెలల వ్యవధిలోనే తీర్పును ప్రకటించాలని స్పష్టంగా సూచించింది. ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో అంతకంటే ముందుగానే తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.



బెయిల్ దరఖాస్తులకు సంబంధించిన కేసుల్లో మరింత వేగంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ కేసులపై విచారణ ముగిసిన రోజే సాధ్యమైనంత వరకు తీర్పు వెల్లడించాలని, ఒకవేళ తీర్పును రిజర్వ్ చేయాల్సి వస్తే మరుసటి రోజుకే ఆదేశాలు వెలువడాలని పేర్కొంది. నిందితుల స్వేచ్ఛకు

➤ మిగతా 2వ పేజిలో..



## సౌర గ్రామాల దిశగా తెలంగాణ ముందడుగు

- బోనకల్‌లో మోడల్ సోలార్ విలేజ్ ప్రారంభం
- ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థ
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, 29 మే తరంగాలు:తెలంగాణలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని విస్తృత స్థాయిలో పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా వేదికగా నిలిచింది. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విస్తృతంగా పర్యటించి చిన్నబీరవల్లి గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసిన

➤ మిగతా 2వ పేజిలో..

## ప్లాస్టిక్ నోట్లకు ఆర్‌బీఐ సిద్ధం

- త్వరలో ప్రయోగాత్మకంగా విడుదలకు ప్రణాళిక
- ముద్రణ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం
- చిరిగిన నోట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం




ముంబై,29 మే తరంగాలు: దేశంలో త్వరలోనే ప్లాస్టిక్ ఆధారిత కరెన్సీ నోట్లు చలామణిలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. నగదు వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త తరహా పాలిమర్ నోట్ల ప్రవేశంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన బోర్డు సమావేశాల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ నోట్లు ఎక్కువకాలం మన్నడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా తగ్గే అవకాశాలు ఉండటంతో ఆర్‌బీఐ ఈ దిశగా అడుగులు వేస్తోంది. దేశంలో కరెన్సీ నోట్ల ముద్రణ ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో మాత్రమే నోట్ల ముద్రణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చినట్లు సమాచారం. నోట్ల తయారీ, రవాణా, భద్రత, పాడైన నోట్ల మార్పిడి వంటి

➤ మిగతా 2వ పేజిలో..



## ఆర్టీఐ కార్యకలాపాలపై సమీక్ష

- సమాచార హక్కుపై చర్చ
- ముఖ్యమంత్రిని కలిసిన కమిషన్
- ఏడాది పనితీరుపై వివరణ

హైదరాబాద్,మే29 తరంగాలు:రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చీఫ్ కమిషనర్, కమిషనర్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్‌లో బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భ ంగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు, కమిషన్ కార్యకలాపాలు, ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, దేశాల భూపాల్ పాల్గొన్నారు. కమిషన్ పనితీరు, ప్రజలకు

➤ మిగతా 2వ పేజిలో..



## ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు

- సైనికుల ధైర్యసాహసాలకు నివాళి
- ఆధునిక యుద్ధ స్వరూపాన్ని ప్రతిబింబించిన ప్రచురణ

న్యూఢిల్లీ, 29 మేతరంగాలు: ఆపరేషన్ సిందూర్ భారత సైనిక చరిత్రలో అపూర్వ విజయంగా నిలిచిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కేవలం నాలుగు రోజుల్లోనే పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ కోరే

➤ మిగతా 2వ పేజిలో..

## రైతు డిస్కమ్ ప్రతిపాదనపై కవిత అభ్యంతరం



- తెలంగాణ ఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న కవిత
- రైతుల భవిష్యత్తుతో ముడిపడిన అంశమని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరించాలని ఈఆర్‌సీకి విజ్ఞప్తి

హైదరాబాద్,29 మేతరంగాలు: రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదన తెలంగాణ రైతాంగ భవిష్యత్తును ప్రభావితం చేసే అత్యంత కీలక అంశమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలోని

➤ మిగతా 2వ పేజిలో..



## పట్టణ పేదలకు గృహభరోసా

- సమగ్ర ప్రణాళికలపై దృష్టి
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా
- వేగంగా పనుల ప్రారంభం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మే29 తరంగాలు:పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను అందించాలనే లక్ష్యంతో

➤ మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శనివారం, 30 మే , 2026


## వరి ధాన్యం కొనుగోళ్లలో

# “తెలంగాణ అగ్రస్థానం”

మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కాగా తెలంగాణ 60 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుతో అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి 52 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే కొనుగోలు చేయడానికి అంగీకరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 60 లక్షల మెట్రిక్ టన్నుల మార్కును దాటిందని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడలేదని అన్నారు. రాష్ట్ర రైతులు సాధించిన రికార్డు స్థాయి ఉత్పత్తి కారణంగానే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. యాసంగి 2025--26లో రాష్ట్రవ్యాప్తంగా 64.36 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 13 వేల రవాణా వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. కొనుగోలు, రవాణా, నిల్వల నిర్వహణ కోసం రెండు లక్షల మందికి పైగా సిబ్బందిని రంగంలోకి దింపినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు కనీస మద్దతు ధర కింద రూ.11,050 కోట్లను నేరుగా జమ చేసినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుత ఖరీఫ్, యాసంగి సీజన్లను కలుపుకుని రైతులకు చెల్లింపులు, కొనుగోలు కార్యకలాపాల కోసం సుమారు రూ.39,300 కోట్ల మేర వ్యయం జరుగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందని చెప్పారు. వర్షానికి తడిసిన 10,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఉడికించిన బియ్యం మిల్లులకు తరలించి రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. తెలంగాణ ప్రస్తుతం దేశ ఆహార భద్రతా వ్యవస్థకు వెన్నెముకగా మారిందని మంత్రి అన్నారు. భారత ఆహార సంస్థకు అత్యధిక బియ్యం సరఫరా చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులకు వచ్చే ప్రతి ధాన్య గింజను కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు పూర్తి మద్దతు అందిస్తూ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## సౌర గ్రామాల దిశగా తెలంగాణ ముందడుగు



రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ వ్యవస్థలను ఆయన ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్వావలంబన సాధించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సౌర విద్యుత్ వినియోగం పెరగడం ద్వారా విద్యుత్ వ్యయం తగ్గడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తొలి విడతగా 81 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థలు, వ్యవసాయ మోటార్లకు 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర ప్యానెల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి సుమారు రూ.1,380 కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లాకు ఈ పథకంలో ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసి రూ.445 కోట్ల వ్యయంతో 16,837 గృహాలకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో పనులు పురోగతిలో ఉండగా, త్వరలోనే పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.సౌర విద్యుత్ ద్వారా గృహ అవసరాలను తీర్చుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. రైతులు కూడా సౌర విద్యుత్ ఆధారిత మోటార్లను వినియోగించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ హిత అభివృద్ధి, స్వచ్ఛ ఇంధన వినియోగం, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సౌర విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం విజయవంతమైతే భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## మూడు నెలల్లో తీర్పు తప్పనిసరి

సంబంధించిన అంశాల్లో అనవసర జాప్యం ఉండకూడదని స్పష్టం చేసింది. బెయిల్ లేదా విడుదలకు సంబంధించిన ఆదేశాలు వెలువడిన వెంటనే వాటిని జైలు అధికారులకు త్వరితగతిన చేరవేయాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. బెయిల్ మంజూరైన వ్యక్తులు అన్ని విధానాలు పూర్తి చేసుకుని వీలైతే అదే రోజు విడుదల కావాలని, అది సాధ్యంకాకపోతే కనీసం మరుసటి రోజుకైనా విడుదల జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ విషయంలో పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించింది.కేవలం హైకోర్టులకే కాకుండా కింది స్థాయి కోర్టులు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అండర్‌ట్రయల్ ఖైదీలకు సంబంధించిన వ్యవహారాల్లో తీర్పులు వెలువడిన వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించి, అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఖైదీలు అనవసరంగా జైలులో ఉండకుండా చర్యలు తీసుకోవడం న్యాయవ్యవస్థ బాధ్యత అని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం ఈ ఆదేశాలను జారీ చేసిన సుప్రీంకోర్టు, న్యాయం కోసం వేలాది మంది పిటిషనర్లు కోర్టుల ఎదుట ఎదురుచూస్తున్న పరిస్థితిని గుర్తు చేసింది. వారికి త్వరగా న్యాయం అందించడం న్యాయవ్యవస్థ కనీస కర్తవ్యమని పేర్కొంటూ, తీర్పుల జాప్యాన్ని తగ్గించేందుకు ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆర్టీఐ కార్యకలాపాలపై సమీక్ష

సమాచార హక్కు చట్టం ద్వారా అందుతున్న సేవల గురించి ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు సమాచారం.గత ఏడాది కాలంలో సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులు, అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారం, కమిషన్ చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తోందని కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం ప్రాధాన్యాన్ని వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన పెరుగుతోందని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కమిషన్ పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలపై కూడా వివరాలు అందించారు.రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలును మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో జాప్యాలను తగ్గించే చర్యలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. పారదర్శక పరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీ సందర్భంగా కమిషన్ సభ్యులు తమకు సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల హక్కుల పరిరక్షణకు కమిషన్ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## పట్టణ పేదలకు గృహభరోసా

తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేస్తోంది. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పలు కీలక అంశాలను చర్చించారు. పట్టణాల్లో నివసించే పేదలకు ఉపాధికి ఆటంకం కలగకుండా గౌరవప్రదమైన జీవనం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అర్బన్ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అమలుపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. క్యూర్ పరిధిలోని ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో అధికారులు రూపొందించిన పలు నమూనా డిజైన్లను మంత్రి పరిశీలించారు. నిర్మాణ నాణ్యతతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని రూపకల్పనలు ఉండాలని స్పష్టం చేశారు.రాబోయే నలభై నుంచి యాభై సంవత్సరాల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సూచించారు. కేవలం నివాస గృహాల నిర్మాణంతో సరిపెట్టకుండా, ప్రజల జీవన విధానం, జనాభా పెరుగుదల, పట్టణ విస్తరణ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సమగ్ర మౌలిక సదుపాయాలతో కూడిన కాలనీల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రతి గృహ సముదాయంలో డ్రైనేజీ వ్యవస్థ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, వాణిజ్య అవసరాలకు అనువైన స్థలాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే పది అంతస్తుల వరకు భవనాలు నిర్మించే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. పట్టణాల్లో భూమి కొరతను దృష్టిలో ఉంచుకొని నిలువు నిర్మాణాలపై దృష్టి సారించాలని తెలిపారు.హాల్, పడకగది, వంటగది, స్నానగది వంటి విభాగాల రూపకల్పనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విశాలత ఉండాలని మంత్రి పేర్కొన్నారు. వాస్తు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని కుటుంబాలు సౌకర్యవంతంగా జీవించేలా నమూనాలు రూపొందించాలని సూచించారు. పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రతి ఇంటి రూపకల్పన ఉపయోగపడే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. పార్కింగ్‌తో పాటు చిన్న వ్యాపారాల నిర్వహణకు అనువైన షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, అక్కడి ప్రజలకు అదే ప్రాంతంలో గృహాలు నిర్మించి అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రజలు తమ ఉపాధి కేంద్రాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రోజువారీ కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పట్టణ పేదలకు నాణ్యమైన గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రైతు డిస్కమ్ ప్రతిపాదనపై కవిత అభ్యంతరం

33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని ఈఆర్‌సీని కోరారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అంశాన్ని పరిమిత స్థాయిలో చర్చించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణలో రైతులు ఎంతో కష్టపడి 29 లక్షల బోర్లు ఏర్పాటు చేసుకున్నారని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యుత్ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టడం వల్ల వ్యవసాయ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని కవిత పేర్కొన్నారు. గతంలో సుమారు 20 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసే తెలంగాణ ప్రస్తుతం కోటి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి చేరుకుందని అన్నారు. ఈ అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రధాన కారణమని, రైతు డిస్కమ్ వల్ల ఆ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

రైతు డిస్కమ్ ప్రతిపాదన నిజంగా రైతులకు మేలు చేసేదైతే ప్రభుత్వం దానిని ఎందుకు రహస్యంగా ఉంచిందని కవిత ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా ఈ అంశాన్ని ప్రజలకు తెలియకుండా ఉంచారని ఆరోపించారు. అసెంబ్లీలో చర్చించకుండా, రైతు సంఘాలతో సంప్రదించకుండా ముందుకు తీసుకెళ్లడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం చేస్తున్న వాదనలను కూడా కవిత ప్రస్తావించారు. ఇప్పటికే డిస్కమ్‌లకు వేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, ఆర్థిక సంక్షోభానికి మొదటి బాధ్యుడు ప్రభుత్వమేనని పేర్కొన్నారు. డిస్కమ్‌లు భారీ నష్టాల్లో ఉన్నాయని చెబుతూ కొత్త సంస్థను ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు, ఉచిత విద్యుత్ పథకాలకు సంబంధించిన సబ్సిడీ మొత్తాలను ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే ప్రస్తుత వ్యవస్థనే బలోపేతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు.రైతు డిస్కమ్ అమలులో ఉద్యోగుల అంశం కూడా ఆందోళన కలిగిస్తోందని కవిత పేర్కొన్నారు. లక్షలాది వ్యవసాయ కనెక్షన్లకు సేవలు అందించాల్సిన పరిస్థితిలో తక్కువ సంఖ్యలో సిబ్బందిని కేటాయించడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, నిర్వహణ పనులు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలోనే సమస్యలను పరిష్కరించవచ్చని, కొత్త డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు అదనపు ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కమ్ ఏర్పాటు ప్రతిపాదనపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కవిత కోరారు. పైలట్ ప్రాజెక్టు అమలు చేసి ఫలితాలను పరిశీలించిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్లాలని సూచించారు. రైతులు ఎప్పుడూ ప్రత్యేక డిస్కమ్ కోరలేదని, ఈ ప్రతిపాదన వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈఆర్‌సీ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతుల భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాల్లో ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

## ప్లాస్టిక్ నోట్లకు ఆర్‌బీఐ సిద్ధం

అంశాలు ఆర్థిక భారం పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలం ఉపయోగపడే పాలిమర్ నోట్లు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.కొత్త నోట్ల ప్రవేశానికి అనుగుణంగా దేశవ్యాప్తంగా ఏటీఎం యంత్రాల్లో సాంకేతిక మార్పులు చేపట్టే అవకాశం ఉంది. ప్లాస్టిక్ నోట్ల మందం, నిర్మాణం, గుర్తింపు విధానం భిన్నంగా ఉండటంతో నగదు పంపిణీ వ్యవస్థను నవీకరించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముందుగా కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా నోట్లను విడుదల చేసి వాటి పనితీరును పరిశీలించే యోచనలో ఆర్‌బీఐ ఉన్నట్లు తెలుస్తోంది. డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నప్పటికీ దేశంలో నగదు చలామణి మాత్రం తగ్గడం లేదు. మార్కెట్లో భారీ స్థాయిలో నగదు వినియోగం కొనసాగుతోంది. ఈ కారణంగా కొత్త నోట్ల ముద్రణ అవసరం కూడా పెరుగుతోంది. ముఖ్యంగా చిన్న వ్యాపారాలు, గ్రామీణ ప్రాంతాలు, దినసరి లావాదేవీల్లో ఇప్పటికీ నగదు ప్రధాన పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం ఆర్‌బీఐ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో చిరిగిపోయిన, పాడైన నోట్ల నిర్వహణ ఒకటి. ప్రతి సంవత్సరం కోట్ల సంఖ్యలో పాత నోట్లను వెనక్కి తీసుకుని వాటిని నాశనం చేయాల్సి వస్తోంది. ముఖ్యంగా రూ.100, రూ.500 నోట్లు అధిక వినియోగం కారణంగా త్వరగా పాడవుతున్నాయి. ప్లాస్టిక్ నోట్లు వస్తే వాటి జీవితకాలం ఎక్కువగా ఉండటంతో ఈ సమస్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనేక దేశాలు పాలిమర్ కరెన్సీని విజయవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారతదేశంలో కూడా గతంలో ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరిగినప్పటికీ వివిధ కారణాలతో అమలు కాలేదు. అయితే ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందడంతో ఆర్‌బీఐ మళ్లీ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తోంది. ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతమైతే రానున్న రోజుల్లో దేశ ప్రజలు ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ఉపయోగించే అవకాశం ఉంది.

## ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు

పరిస్థితికి తీసుకువచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు భారత్ ఎదుర్కొన్న ఇతర యుద్ధాలతో పోలిస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైనదిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ప్రత్యేక స్మారక ప్రచురణను విడుదల చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకం కేవలం చారిత్రక సంఘటనల సమాహారం మాత్రమే కాదని, యుద్ధంలో పాల్గొన్న భారత సైనికుల వ్యక్తిగత అనుభవాలను కూడా ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఆధునిక యుద్ధంలో నాయకత్వం, ధైర్యం, ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఎంత కీలకమో ఈ ప్రచురణ ద్వారా తెలుస్తుందని చెప్పారు.

ఆపరేషన్ విజయవంతం కావడంలో భారత సైనికులు చూపిన అంకితభావం, త్యాగం, పట్టుదల ఈ పుస్తకంలో ప్రతిబింబించాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. యుద్ధరంగంలో సైనికులు ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. దేశ భద్రత కోసం సైన్యం చేస్తున్న త్యాగాలను ప్రజలు అర్థం చేసుకోవడానికి ఈ ప్రచురణ ఉపయోగపడుతుందని వివరించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సైనికులు చెల్లిస్తున్న మూల్యం ఎంతో గొప్పదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వారి సేవలు, త్యాగాలకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. దేశ రక్షణ కోసం సైన్యం చేస్తున్న కృషిని గుర్తించి, ప్రజలు కూడా బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన ప్రతి సైనికుడికి ఈ ప్రచురణ ఒక నివాళిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. యుద్ధ విజయాల వెనుక ఉన్న మానవీయ కోణాన్ని ప్రజలకు చేరవేసే ప్రయత్నంగా ఈ పుస్తకాన్ని అభివర్ణించారు. భారత సైనికుల అచంచల దేశభక్తి, సేవా తత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో భారత సాయుధ దళాలు పోషిస్తున్న పాత్రను గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ విజయగాథను మరింత మందికి చేరవేయాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రచురణ ద్వారా దేశ ప్రజలు సైనికుల సేవలను మరింత దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం

### డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి బాధ్యతల అవకాశం

### కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంతో కీలక పరిణామం

బెంగుళూరు, మే29 కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమర్పించిన రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అధికారికంగా ఆమోదించారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి నోటిఫికేషన్ విడుదలైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం తనకు ఉన్న అధికారాలను వినియోగిస్తూ సీఎం రాజీనామాను స్వీకరిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. అలాగే సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రిమండలిని తక్షణమే రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం రోజున సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను లోక్‌భవన్‌లో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శికి అందజేశారు. గవర్నర్ నగరానికి దూరంగా ఉన్న నేపథ్యంలో రాజీనామా పత్రాన్ని అధికారుల ద్వారా సమర్పించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ అధికారికంగా ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమమైంది.

అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగాలని గవర్నర్ సూచించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు పరిపాలనా వ్యవహారాలను కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగే వరకు ప్రస్తుత వ్యవస్థ కొనసాగనుంది. ఈ పరిణామాల మధ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్‌తో ఢిల్లీలో జరిగిన చర్చల అనంతరం ఆయనను తదుపరి ముఖ్యమంత్రిగా ఎంపిక చేసే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. అధికార బదిలీకి సంబంధించిన తుది నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేతలతో సంప్రదింపులు కొనసాగుతున్నట్లు సమాచారం.

THARANGALU DAILY NEWS

శనివారం, 30 మే, 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# దళిత క్రైస్తవులకు ఎస్ సి హోదా కల్పించాలి

•జస్టిస్ కేజే బాలకృష్ణ నకు తర నివేదికను సమర్పించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే అంశంపై అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడినటువంటి ప్రత్యేక కమిటీ చైర్మన్ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కి న్యూఢిల్లీలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన నివేదికను సమర్పించారు. 200 పైగా పేజీలతో కూడిన ఈ నివేదికలో దళిత క్రైస్తవులకు సంబంధించిన విద్యా,వైద్య,సామాజిక ,సాంస్కృతిక ,ఆర్థిక పరిస్థితులను పేర్కొంటూ వారికి ఎస్సీ హోదా, రాజ్యాంగ హక్కులను కల్పించాలని కమిటీకి ఎమ్మార్పీఎస్ తరుపున విజ్ఞప్తి చేశారు. అలాగే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు మరియు సామాజిక వివక్షత , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఇతర అంశాలు ,కుల వ్యవస్థ ప్రభావం మొదలగు అంశాలను ఈ నివేదికలో పొందుపరిచి సుదీర్ఘ కాలంగా నలుగుతున్న సమస్య పరిష్కారం కోసం కమిటీ ముందు కొన్ని ప్రతిపాదనలు పెట్టడం జరిగిందన్నారు.

# వ్యాక్సిన్ వ్యాధులపై వైద్యులకు శిక్షణ

•జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్



**భద్రాద్రి జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మే 29**

భద్రాద్రి కొత్తగూడెం, మే 29: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, యూఎఫ్‌డబ్ల్యూసీల వైద్య అధికారులకు వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులపై అవగాహన, ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పోలియో, మీజిల్స్ వ్యాధుల లక్షణాలు, అనుమానిత కేసులను గుర్తించే విధానం, వెంటనే చేపట్టాల్సిన విచారణ, నమూనాల సేకరణ, ఫాలోఅప్ చర్యలు, వ్యాధి నియంత్రణ చర్యలు, నివేదికల సమర్పణ విధానాలపై సమగ్రంగా వివరించారు. వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల నిర్మూలన లక్ష్యాల సాధనలో వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అనుమానిత కేసులను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. రాకేష్, డా. దినేష్, డా. హరీష్‌తో పాటు జిల్లా పరిధిలోని అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, యూఎఫ్‌డబ్ల్యూసీల వైద్య అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల ప్లైవుడ్ షాప్‌ను ప్రారంభించిన అల్లం రమ-నాగేశ్వర్ రావు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే. 29, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ అమీనపురం గ్రామానికి చెందిన మడుపు శ్రీనివాస్,జ్యోతిరావు పూలే సెంటర్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ప్లైవుడ్, గ్లాస్ మర్చంట్ & హార్డ్ వేర్ షాప్ ను శుక్రవారం కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వల్లందస్ రవి,బానోత్ బధ్య,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ,సంఘం పెద్దమనుషులు బ్రహ్మాచారి,వెంకటయ్య, రమేష్,శ్రీను,మధు సతీష్, రాజు,నాగేంద్ర చారి,ఏ. సత్యం,బ్రహ్మం,కృష్ణమూర్తి, చంద్రయ్య,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా

• ఎన్నెస్పి ఆక్రమణలను తొలగించకుంటే ఆందోళన

• గ్రీన్ బెల్ట్ ఏర్పాటు ఏమైంది

• సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

ఆక్రమణలను పరిశీలించిన సిపిఐ బృందం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఖమ్మం: నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్దాక్షణ్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్‌ను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్భలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్భలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ,సిపిఐ నాయకులు ఉపేందర్,నర్సింహారావు,సైదులు,మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

•ఎస్.ఐ.ఆర్.కార్యక్రమాన్నిపారదర్శకంగా ,నిష్పాక్షికంగా నిర్వహించాలి

•ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి

•డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి

•రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి

•ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పొరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హుడైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యూమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్,అన్సరీ,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పూటలా ఫోటో పద్ధతిని మార్చాలివ్యవసాయ కార్మిక సంఘం




**ఇల్లందు ప్రతినిధి మే29,( తరంగాలు):** యూపీఏ -కేంద్ర ప్రభుత్వం ఆనాడు వ్యవసాయ కూలీల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పార్చారు. కానీ నేడు బీజేపీ ప్రభుత్వం అపథకాన్ని చిల్వలు పాలవలు చేస్తూ రెండు ఫోటోల పద్ధతిని ప్రవేశ పెట్టి కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ ప్రభుత్వంను విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ సి.ఎస్.పి గ్రామపంచాయతీ లో వీరభద్రం అధ్యక్షతన నిర్వహించగా అయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం వీబీజీ రాంజీ పథకం అనీపేరు మార్చి పని ప్రదేశాలలో మంచినీరు, మెడికల్ కిట్టు బ్యాగ్ లు పెట్టక పోవడం, పనిముట్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయ కూలీలందరికి ఆత్మీయ భరోసా పథకం అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని సూచించారు. అనంతరం 12 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గుగులోత్ గోబ్రియ, ఆలేటి కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కల్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.29,తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం మహబూబాబాద్ మండల కేంద్రానికి గాను పట్టణ కేంద్రానికి గాను కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ 122 చెక్కులను సీఎంఆర్ఎఫ్ 44 చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగుల్ జ్యోతి రమేష్ నాయక్ ,మహబూబాబాద్ మండల అధ్యక్షులు ,అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ సీనియర్ నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా అనంతరం చాలా మందికి వస్తున్న కొత్త ఆరోగ్య సమస్య బ్రెయిన్ ఫాగ్ ఏంటిది



కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఒక విచిత్రమైన మానసిక సమస్యను ఎదుర్కొంటున్నారు. పని చేస్తున్నప్పుడు, చదువుతున్నప్పుడు లేదా సాధారణ రోజువారీ పనులు చేస్తూ కూడా ఏకాగ్రత కోల్పోవడం, ఏదో మర్చిపోవడం, ఆలోచనలు స్పష్టంగా లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయి. గదిలోకి ఎందుకు వెళ్లామో మరిచిపోవడం నుంచి మాట్లాడుతున్న విషయాన్ని మధ్యలోనే మర్చిపోవడం వరకు ఈ సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. నిపుణులు దీనిని బ్రెయిన్ ఫాగ్ గా పేర్కొంటున్నారు. కరోనా తర్వాత జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఒత్తిడి, అధిక డిజిటల్ వినియోగం వంటి కారణాలతో ఈ సమస్య పెరిగిందని చెబుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో ఉద్యోగాలు, చదువు, సమావేశాలు, స్నేహితులతో మాట్లాడటం అన్నీ ఆన్‌లైన్‌కే పరిమితమయ్యాయి. దీంతో రోజంతా స్క్రీన్‌ల ముందే గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకేసారి అనేక పనులు చేయడం, వరుసగా నోటిఫికేషన్లు రావడం, నిరంతరం వర్చువల్ మీటింగ్స్‌లో పాల్గొనడం వల్ల మెదడుకు విశ్రాంతి దొరకలేదు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి క్రమంగా ఏకాగ్రత తగ్గడానికి దారితీసిందని నిపుణులు చెబుతున్నారు.

### నిద్ర సమస్యలు.

పని, వ్యక్తిగత జీవితాల మధ్య గీతలు చెదిరిపోవడంతో నిద్రించే సమయాలు కూడా పూర్తిగా మారిపోయాయి. రాత్రిళ్లు ఆలస్యంగా మేల్కొని ఉండటం, తగిన నిద్ర లేకపోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం దెబ్బతింటున్నాయి. తక్కువ నిద్ర కూడా నిర్ణయాలు తీసుకునే శక్తిని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా సమయంలో ఎదురైన ఆందోళన, ఒంటరితనం, భయం కూడా మెదడుపై తీవ్ర ప్రభావం చూపాయని చెబుతున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ స్థాయిలు పెరిగి, జ్ఞాపకశక్తి, నేర్చుకునే ప్రక్రియకు సంబంధించిన మెదడు భాగంపై ప్రభావం చూపుతుందని నిపుణులు వివరిస్తున్నారు. దీని వల్ల విషయాలు గుర్తుంచుకోవడం కష్టమవడం, దృష్టి నిలకడగా లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

# మంత్రి సీతక్కను కలిసి ధన్యవాదాలు తెలిపిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు



- రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో వేలాది కుటుంబాలలో వెలుగులు
- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిపాటి నాగరాజు

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మే. 29, తరంగాలు:**
శుక్రవారం హైదరాబాదులోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలపై మంత్రి తో చర్చించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్లకు జీవో నెం. 51 నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఏ విధంగానైతే ఐఏఎస్, ఐపీఎస్ లకు ఒకటవ తారీఖున ప్రతినెల జీతం వచ్చినట్లే గ్రామపంచాయతీ ఉద్యోగులందరికీ కూడా ప్రతి నెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయంకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిపాటి నాగరాజు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంక్షేమం పట్ల చూపుతున్న వైఖరి చారిత్రాత్మకమని అన్నారు. తెలంగాణ సీఎం తీసుకున్న ఒకటో తారీకు జీతాల చెల్లింపు నిర్ణయంతో 50వేల గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబాలలో వెలుగులు నింపారని తెలిపారు. ప్రతిరోజు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యలను తీరుస్తున్న సిబ్బందికి ప్రతి నెల ఒకటో తారీకున జీతాలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని, ఇలాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షులు కంచకట్టయ్య, సంఘం నాయకులు పిల్లి రవి యాదవ్, శ్రీధర్, సురేందర్, నేత నర్సయ్య,ఐలయ్య తదితరులు ఉన్నారు.

# జోగు గూడెం లో నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీనిఅభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు ప్రతినిధి మే 29,( తరంగాలు):** కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం.రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ , సరిరాం నాయక్ ల సమక్షంలో ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ మాళోత్ కుమార్, జరపల వినాయకుడు భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య, పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల ఫుల్ సింగ్, భూక్య లక్ష్మణ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండిలో ఐరావత్ టెండర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ ప్రారంభించిన





మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కర్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ టెంపుల్ దగ్గర ఐరావత్ టెండర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ ఓపెనింగ్ కుమహేశ్వరంశాసనసభ్యులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్‌లి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐరావత్ ట్రేడర్స్ హెచ్ఎంటి రైస్ లాభాల బాటలో వెళ్లాలని ముందు ముందు ఇంకా చాలా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తుందని మాయ మాటలు చెప్పి గద్దె ఎక్కిన తర్వాత నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మకుండా స్వయంకృషితో ఎదిగే విధంగా ఐరావత్ టెండర్స్ హెచ్ఎంటి రైస్ షాప్ పెట్టుకుని ముందడుగు వేయడం ఎంతో గొప్ప విషయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమ జవహర్లాల్ నాయక్ సేవ్య నాయక్ శీను నాయక్ చిట్టి రమేష్ నాయక్ డైరెక్టర్ వీరయ్య మాజీ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లక్ష్మీ నరసింహ రెడ్డి శ్వేత భూనాథ్ మాజీ ఎంపిటిసి సక్రి నాయకులు నరసింహ రవి నాయక్ శీను నాయక్ ప్రవీణ్ నాయక్ దశరథ్ నాయక్ రాజశేఖర్ రమణ పత్తి సోమ్లా కృష్ణ కోట్యా మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- పొగాకు ఉత్పత్తుల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి , మే 29, తరంగాలు** :బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (ఎన్ టి సీపీ )లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పొగాకు నియంత్రణ చట్టం జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కా మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దేవాలయాలు, పాఠశాలలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధించబడిందని పేర్కొంటూ, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతను భాగస్వామ్యం చేస్తూ ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగడం వల్ల పరిసరాల్లో ఉన్న వారిపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ నెల 31న నిర్వహించే ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు, శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రామకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే అనర్థాలపై పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించేలా పాఠ్యాంశాలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో నిషేధిత బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో పొగాకు సాగును నియంత్రించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య జిల్లాలో చేపడుతున్న పొగాకు నియంత్రణ కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మేన శ్రీను, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జీడబ్ల్యూఎంసీ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి వేణుగోపాల్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ అర్బీ, మే 29,తరంగాలు :**
రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ఆవరణలో ఏర్పాటుచేసిన పచ్చి రొట్ట ఎరువుల విత్తనాల అమ్మకం కేంద్రాన్ని ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం పచ్చి రొట్ట ఎరువులను సబ్సిడీపై అందజేస్తున్నదని , జీలుగ విత్తనాలు కిలో 163.50 రూపాయల చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం కిలోకు 81.75 పైసలు సబ్సిడీ ఇస్తుందని, సబ్సిడీ తర్వాత రైతు కిలోకు 81.75 పైసలు చెల్లించాల్సి ఉంటుందని, 30 కిలోల బ్యాగు 2,452.50 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే జనుము విత్తనాలకు సంబంధించి కిలో 155.60 ధర ఉండగా, ప్రభుత్వం కిలోకు 77.75 రూపాయల సబ్సిడీ ఇస్తుందని, తక్కిన 77.75 పైసలు రైతు చెల్లించి కొనాల్సి ఉంటుందని, 40 కేజీల జనుము విత్తనాల బ్యాగును రైతులు3110 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.పచ్చిరొట్ట ఎరువుల వల్ల సాంద్రత పెరుగుతుందని, అలాగే నేలలో శక్తి, సారవంతం పెరుగుతాయని, తద్వారా పంట దిగిబడి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల రైతులు వచ్చిరోట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ద్వారా జిల్లాకు 3500 క్వింటాళ్ల జీలుగ, 500 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చాయని, వీటిని జిల్లాలోని వివిధ మండలాలకు పంపడం జరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, లక్ష్మయ్య ,ఇతర ప్రజా ప్రతినిధులు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చి పర్యావరణాన్ని పాడు చేయకండి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



**నల్గొండ అర్బీ, మే 29, తరంగాలు** : రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న గిరక బావి గూడెంలో రైతులు వరి కొయ్యలను పొలంపైనే తగలబెడుతున్నారని తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో వరి కొయ్యలను తగలబెట్టడం వలన ప్రాణాపాయం సంభవించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు . ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంట ఉన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం





- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.

**నల్గొండ అర్బీ, మే 29,తరంగాలు** :ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అంతేకాక ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 64 కుక్కల ప్రేమికులకు కుక్క పిల్లలను దత్తత ఇచ్చారు.కుక్క పిల్లల దత్తత పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులలో కుక్క అత్యంత విశ్వాసమైనదని అన్నారు. వీటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే సమయంలో రానున్న వానా కాలం కుక్కకాట్లు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, కుక్కకాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా వీధులలో ఎక్కడపడితే అక్కడ ఆహార పదార్థాలు, చెత్తాచెదారం వేయడం వల్ల రోడ్డుపై చెత్త వేయడం కాలనీలో వేయడం వల్ల ఆహారం కోసం కుక్కలు విధులలోకి వస్తాయని, అదే సమయంలో చిన్న పిల్లలు, పాఠశాల పిల్లలు కుక్కకాటుకు గురయ్యే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని వీధులలో చెత్తా,చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నల్గొండ జిల్లాలో జంతు జనన కేంద్రం ఉన్నందున ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుక్కలను దత్తతగా పొందినవారు వాటిని కాపాడుకోవాలని ,వాటిని వీధిలోకి వదలకుండా ఇంట్లోనే పెంచుకోవాలని, సమయానికి వాటికి ఆహారం అందిస్తూ చక్కగా పెంచుకోవాలని సూచించారు. ప్రజలు కుక్కల పట్ల అవగాహన పెంచుకోవాలని, కుక్క కాటుకు గురికాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, కార్పొరేటర్లు తదితరులు హాజరయ్యారు.

## పిల్లల జీవితంలో మొదటి 1000 రోజులు అత్యంత కీలకం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ ప్రతినిధి , మే 29,తరంగాలు** :పిల్లల జీవితంలో మొదటి 1000 రోజులు వారి భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తాయని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా వరంగల్ మండలం పైడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన “బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు” కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు మరియు బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతో అవసరమని సూచించారు. గర్భధారణ ప్రారంభమైన రోజు నుండి చిన్నారికి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే కాలం పిల్లల శారీరక, మానసిక, భావోద్వేగ మరియు మేధో వికాసానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.తల్లి-శిశు సంరక్షణ, సరైన పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, ప్రేమతో కూడిన సంరక్షణ మరియు ప్రారంభ బాల్యాభివృద్ధి అంశాల పై జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కార్తీక్ ఆలనా పాలన వీడియోలను ప్రదర్శించి గర్భిణీలు, బాలింతలు మరియు తల్లిదండ్రులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై టి పి టి ద్వారా అవగాహన కల్పించారు. ఎర్లీ చైల్డ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా స్థానికంగా లభించే తక్కువ ఖర్చు వనరులతో ఆటబొమ్మలు, అభ్యాస సామగ్రి తయారీపై ప్రదర్శనలు నిర్వహించారు.పిల్లల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించే పద్ధతులపై తల్లిదండ్రులు, సంరక్షకులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మరియు చిన్నారులు తయారు చేసిన తక్కువ ఖర్చుతో కూడిన ఆటబొమ్మలు, అభ్యాస సామగ్రి మరియు ప్రారంభ బాల్యాభివృద్ధికి సంబంధించిన ప్రదర్శనలను ప్రత్యేక స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ స్టాల్స్‌ను సందర్శించి అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్‌ఓ విజయలక్ష్మి, ఎంఆర్వో శ్రీకాంత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి బి. రాజమణి, సీడీపీవో పి. విద్య, సూపర్వైజర్ లావణ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి
- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



**వరంగల్ ప్రతినిధి, మే 29,తరంగాలు** : ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ )ను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు / కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి, ఆర్డీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి , మే 29,తరంగాలు:**జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించి, కొనుగోలు చేసిన వడ్లను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాముగర్లతో కలిసి రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్లు, మండల ఏపీఎంలు (డీఆర్‌డీఏ), నోడల్ అధికారులు (డీసీఓ)లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లకు సూచనలు చేశారు.జిల్లాలో ఎక్కడా గన్ని సంచుల కొరత, రవాణా వాహనాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, డీఎంసీఎస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ, కిష్టయ్య, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబంధిత అధికారులు బొల్లికుంట పిపిసి కెంటర్ ను తనిఖీ చేశారు. పీపీసీలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను రేపటిలోగా మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు, రైతులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- గూడూరు,కమలాపూర్ లోని రెండు పడక గదుల ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి, 29 మే, తరంగాలు** : రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ , తదితర మౌలిక వసతులను కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్ లలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్లకు సంబంధించి మరమ్మతులు పనులు త్వరగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు త్వరగా పంపిణీ చేసే విధంగా మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గూడూరు, కమలాపూర్ సర్పంచ్ లు వనజ, సతీష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, డిఆర్డీఓ మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

- ఉప్పల్ లో ఉపాధి హామీ కూలీలతో క్షేత్రస్థాయిలో సౌకర్యాల గురించి ఆరా తీసిన కలెక్టర్





**హనుమకొండ ప్రతినిధి, మే 29,తరంగాలు** : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ (ఈజీఎస్) పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు ప్రతిరోజు ఎంతమంది కూలీలు వస్తున్నారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో క్షేత్రస్థాయిలో కల్పిస్తున్న సౌకర్యాలను గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా వస్తున్నారా అని, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని, రుణాలు తీసుకుంటే సకాలంలో కడుతున్నారా అని కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈజీఎస్ పనులు చేస్తుండగా ఫోటోలు దిగే సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మ్ పాండ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు 480 మంది కూలీలు హాజరవ్వడంపై, ఉపాధి హామీ కూలీలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన తాగునీరు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులు కల్పించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతుండడం పై డిఆర్డిఓ మేన శ్రీను, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామ సర్పంచ్ రమా, తహసిల్దార్ సురేష్ కుమార్, ఈజిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దాలి

- డంపింగ్ నిర్వహణ,వ్యర్థాల సెగ్రిగేషన్ సమర్థవంతంగా ఉండాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి , మే 29, తరంగాలు** :జిల్లాలో ప్రతి మండలంలో కనీసం మూడు నుండి ఐదు గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమలాపూర్ మండలం శనిగరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో వ్యర్థాల నిర్వహణ, చెత్త వేరు చేసే విధానం, కంపోస్టు తయారీ ప్రక్రియ తదితర అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంపోస్టు ఎరువును ఏ విధంగా తయారు చేస్తున్నారని, దానిని ఎక్కడ వినియోగిస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. అదేవిధంగా ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను ఎక్కడ విక్రయిస్తున్నారని, వాటి విక్రయం ద్వారా గ్రామపంచాయతీకి ఎంత ఆదాయం సమకూరుతోందని పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్‌లను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డంపింగ్ యార్డుల నిర్వహణ పరిశుభ్రంగా, పద్ధతిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలంలో కనీసం మూడు నుండి ఐదు గ్రామపంచాయతీలను మోడల్ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వచ్చే నెల 15వ తేదీలోగా నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు, డిఆర్డిఓ మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# శరీరానికి విశ్రాంతినిచ్చే రాళ్లు

- వేడి రాళ్లతో ప్రత్యేక మర్దన
- ఒత్తిడి, అలసటకు ఉపశమనం
- ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఆదరణ



**డెస్క్, 29 మే తరంగాలు** శరీర మర్దన కోసం ఉపయోగించే ప్రత్యేక రాళ్లను సాధారణంగా "మసాజ్ స్టోన్స్" అని పిలుస్తారు. ఇవి ఎక్కువగా అగ్నిపర్వత శిలల నుంచి లభించే మృదువైన నల్లటి రాళ్లు. వేడిని ఎక్కువసేపు నిల్వ ఉంచే లక్షణం ఉండటంతో వీటిని శరీర మర్దనలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆరోగ్య కేంద్రాలు, స్పా కేంద్రాల్లో ఈ విధానం మరింత ప్రాచుర్యం పొందుతోంది. శరీర మర్దనకు ముందు ఈ రాళ్లను నిర్దిష్ట ఉష్ణోగ్రత వరకు వేడి చేస్తారు. అనంతరం మెడ, భుజాలు, వీపు, చేతులు, కాళ్లు వంటి భాగాలపై ఉంచి మృదువుగా మర్దన చేస్తారు. రాళ్ల నుంచి విడుదలయ్యే వేడి కండరాలను సడలించి శరీరానికి హాయిని కలిగిస్తుంది. రోజంతా పని ఒత్తిడితో అలసిపోయిన వారికి ఇది విశ్రాంతిని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేడి రాళ్ల మర్దన వల్ల రక్త ప్రసరణ మెరుగుపడే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కండరాల్లో ఏర్పడే బిగుతు తగ్గడం, శరీరంలో తేలికపాటి అనుభూతి కలగడం వంటి ప్రయోజనాలు కనిపించవచ్చు. ముఖ్యంగా కంప్యూటర్ ముందు గంటల తరబడి పనిచేసే ఉద్యోగుల్లో మెడ, భుజాల నొప్పులను తగ్గించడంలో ఈ విధానం సహాయపడుతుందని చెబుతున్నారు. కొన్ని ఆరోగ్య కేంద్రాలు చల్లని రాళ్లను కూడా ఉపయోగిస్తున్నాయి. వీటిని శరీరంలోని కొన్ని భాగాలపై ఉంచడం ద్వారా వాపు, వేడి భావనను తగ్గించే ప్రయత్నం చేస్తారు. వేడి, చల్లని రాళ్లను కలిపి ఉపయోగించే విధానాన్ని ప్రత్యేక మర్దన చికిత్సగా పరిగణిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరికీ ఈ మర్దన పద్ధతి అనుకూలంగా ఉండకపోవచ్చు. గుండె సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులు, తీవ్రమైన రక్తపోటు వంటి సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే ఈ చికిత్సను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన నిపుణుల పర్యవేక్షణలో చేసినప్పుడు ఈ ప్రత్యేక రాళ్ల మర్దన శరీరానికి ప్రశాంతతను, మనసుకు ఆహ్లాదాన్ని అందించే సహజ ఆరోగ్య పద్ధతిగా నిలుస్తోంది.

## గ్యాస్ ఆదా చేసే చిట్కాలు

- చిన్న జాగ్రత్తలతో పెద్ద పొదుపు
- వంటింట్లో ఖర్చు తగ్గించే మార్గాలు
- ప్రతి ఇంటికి ఉపయోగపడే సూచనలు



**డెస్క్, 29 మే తరంగాలు :** వంటగ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో గ్యాస్‌ను ఆదా చేసుకోవడం ప్రతి కుటుంబానికి అవసరంగా మారింది. కొన్ని చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని తగ్గించి ఖర్చును నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వంట ప్రారంభించే ముందు కావాల్సిన అన్ని పదార్థాలను సిద్ధంగా ఉంచుకోవడం మంచిది. కూరగాయలు కడగడం, తరగడం, మసాలా దినుసులు సిద్ధం చేయడం వంటి పనులను ముందుగానే పూర్తి చేస్తే స్టవ్‌ను అనవసరంగా ఎక్కువసేపు వెలిగించాల్సిన అవసరం ఉండదు. దీంతో గ్యాస్ వినియోగం తగ్గుతుంది. వంట చేసేటప్పుడు పాత్రపై మూత పెట్టడం చాలా ముఖ్యమైన అలవాటు. మూత పెట్టడం వల్ల వేడి బయటకు పోకుండా ఉండి ఆహారం త్వరగా ఉడుకుతుంది. ముఖ్యంగా పప్పులు, కూరలు, అన్నం వండేటప్పుడు ఈ పద్ధతి గ్యాస్ ఆదాకు బాగా ఉపయోగపడుతుంది. ప్రెజర్ కుక్కర్‌ను ఎక్కువగా ఉపయోగించడం ద్వారా కూడా గ్యాస్‌ను ఆదా చేయవచ్చు. సాధారణ పాత్రలతో పోలిస్తే కుక్కర్‌లో ఆహారం వేగంగా ఉడుకుతుంది. దీంతో వంట సమయం తగ్గి గ్యాస్ వినియోగం కూడా గణనీయంగా తగ్గుతుంది.స్టవ్ మంట పాత్ర అడుగు భాగాన్ని మాత్రమే తాకేలా ఉండాలి. పెద్ద మంట పెట్టడం వల్ల వేడి పక్కలకు వృథాగా వెళ్లిపోతుంది. అలాగే స్టవ్ బర్నర్లను తరచూ శుభ్రం చేయడం ద్వారా మంట సరిగా వెలిగి గ్యాస్ సమర్థవంతంగా వినియోగించబడుతుంది. చిన్న చిన్న అలవాట్లతోనే గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. సరైన ప్రణాళికతో వంట చేయడం, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గ్యాస్ ఖర్చును తగ్గించడమే కాకుండా కుటుంబ బడ్జెట్‌కు కూడా ఊరట కల్పించవచ్చు.

THARANGALU DAILY NEWS
శనివారం, 30 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి






- రైతులకు ఇబ్బందులు వద్దు
- రవాణా సదుపాయాలు పెంచాలి
- గడువులోపు ప్రక్రియ పూర్తి

**జనగామ, 29 మే** : జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు సకాలంలో సేవలు అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.

ధాన్యం రవాణా ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు ట్రాక్టర్లు, లారీలు వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే ఇసుక రవాణాకు ఉపయోగించే ట్రాక్టర్లను కూడా ధాన్యం రవాణా కోసం వినియోగించాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా హమాలీలు, వాహనాలు అందుబాటులో ఉండేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లారీలు ఆలస్యంగా రావడం వల్ల రైతులు ఇబ్బందులు పడకూడదని సూచించారు. ధాన్యం నిల్వలు ఎక్కువకాలం కేంద్రాల్లో ఉండకుండా వేగంగా తరలించేలా పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. రవాణా వ్యవస్థలో సమన్వయం అత్యంత కీలకమని వివరించారు. గోదాముల నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్రంగా నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యానికి ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణా, నిల్వ, కొనుగోలు ప్రక్రియలన్నింటినీ సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లక్ష్యాల వారీగా కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హతిరామ్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, డీఏఓ అంబికా సోనీ, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# మట్టిపెంకులపై మనసెందుకు పడుతుంది






- వింత కోరిక వెనుక కారణాలు
- ఆరోగ్య సమస్యలకు సంకేతమా
- లాభాల కంటే నష్టాలే ఎక్కువ

**డెస్క్, 29 మే** కొందరికి మట్టిపెంకులు, సున్నం, చాక్ ముక్కలు లేదా ఇతర తినకూడని పదార్థాలను తినాలనిపించడం కనిపిస్తుంది. వైద్య శాస్త్రంలో ఈ పరిస్థితిని "పికా" అనే రుగ్మతగా పిలుస్తారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, రక్తహీనతతో బాధపడేవారిలో ఈ అలవాటు ఎక్కువగా కనిపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.మట్టిపెంకులు తినాలనిపించడానికి ప్రధాన కారణాల్లో ఇనుము లోపం ఒకటిగా భావిస్తున్నారు. శరీరంలో కొన్ని పోషకాల కొరత ఏర్పడినప్పుడు ఇలాంటి అసాధారణ కోరికలు కలగవచ్చని వైద్యులు చెబుతున్నారు. కొన్నిసార్లు మానసిక ఒత్తిడి, ఆందోళన, పోషకాహార లోపం కూడా దీనికి కారణం కావచ్చు.మట్టిపెంకులు తినడం వల్ల ఎలాంటి ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని శాస్త్రీయ ఆధారాలు లేవు. కొందరు జీర్ణక్రియకు మేలు చేస్తుందని భావించినప్పటికీ దీనికి సరైన ఆధారాలు లభించలేదు. అందువల్ల దీనిని ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించరాదు.మట్టిలో ఉండే సూక్ష్మక్రిములు, పరాన్నజీవులు శరీరంలోకి ప్రవేశించి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. కడుపు నొప్పి, వాంతులు, జీర్ణక్రియలో ఇబ్బందులు, పోషకాల శోషణ తగ్గడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దీర్ఘకాలం ఈ అలవాటు కొనసాగితే మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.గర్భిణులు, చిన్నారుల్లో ఈ అలవాటు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. రక్త పరీక్షలు, పోషకాల స్థాయిల పరిశీలన ద్వారా అసలు కారణాన్ని గుర్తించి తగిన చికిత్స తీసుకోవచ్చు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కూడా ఈ సమస్యను తగ్గించే అవకాశం ఉంటుంది. మట్టిపెంకులు తినాలనే కోరిక సాధారణంగా కనిపించినా, అది కొన్నిసార్లు శరీరంలో పోషకాల కొరతను సూచించే హెచ్చరిక కావచ్చు. కాబట్టి ఇలాంటి అలవాటును సరదాగా తీసుకోకుండా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నోట్‌బుక్‌లో నెమలి ఈక బాల్య జ్ఞాపకాల వెనక నిజం

- ఈక పెరుగుతుందనే నమ్మకం
- తరతరాలుగా వస్తున్న ఆసక్తికర కథ
- శాస్త్రం చెప్పేదేమిటి



**డెస్క్, 29 మే** చిన్ననాటి రోజుల్లో చాలా మంది పిల్లలు తమ నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాల మధ్య నెమలి ఈకను పెట్టుకునేవారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఈక పెద్దదవుతుందని, దాని నుంచి మరో చిన్న ఈక పుడుతుందని పెద్దలు చెప్పిన మాటలను నమ్ముతూ ఆసక్తిగా గమనించేవారు. పాఠశాలల్లో, ఇళ్లలో, స్నేహితుల మధ్య ఈ విషయం ఒక చిన్న రహస్యంలా చర్చకు వచ్చేది. ఈ నమ్మకం ఎన్నో తరాలుగా కొనసాగుతూ నేటికీ చాలా మందిలో బాల్య జ్ఞాపకంగా మిగిలిపోయింది. నోట్‌బుక్‌లో పెట్టిన నెమలి ఈక నిజంగానే పెరుగుతుందా అనే ప్రశ్న చాలామందికి ఉండేది. కొందరు రోజూ పుస్తకం తెరిచి ఈకను పరిశీలించేవారు. కొన్ని సందర్భాల్లో ఈక కొద్దిగా విప్పారినట్లు లేదా ఆకారం మారినట్లు కనిపించడంతో అది పెరుగుతోందనే భావన కలిగేది. దీంతో పిల్లల్లో మరింత ఆసక్తి పెరిగేది. అయితే ఈ మార్పులు సహజంగా ఈకలోని తంతువులు విస్తరించడం వల్లే జరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రీయంగా చూసినప్పుడు పక్షి శరీరం నుంచి వేరైన తర్వాత ఈకకు జీవక్రియలు ఉండవు. అందువల్ల అది పెరగడం, కొత్త ఈకలు పుట్టడం అసాధ్యం. జీవం ఉన్న కణాలు లేకపోవడంతో పెరుగుదల జరగదు. అయితే పుస్తకాల మధ్య ఒత్తిడి, ఉష్ణోగ్రత, తేమ ప్రభావాల వల్ల ఈక ఆకారంలో స్వల్ప మార్పులు రావచ్చు. వీటినే చాలామంది పెరుగుదలగా భావిస్తారు. అయినా ఈ నమ్మకం వెనక ఒక అందమైన భావన దాగి ఉంది. పిల్లల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెంచడం, పరిశీలనా దృష్టిని అలవాటు చేయడం, ఎదురు చూసే ఆనందాన్ని కలిగించడం వంటి అంశాలు దీనితో ముడిపడి ఉన్నాయి. ఒక చిన్న ఈకను ప్రతిరోజూ గమనించడం ద్వారా పిల్లలు సహనం, ఆసక్తి, ఊహాశక్తిని పెంపొందించుకునేవారు. అందుకే ఈ కథనం కేవలం మూఢనమ్మకంగా కాకుండా బాల్యంలోని మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది. భారతీయ సంస్కృతిలో నెమలి ఈకకు ఉన్న ప్రత్యేక స్థానం కూడా ఈ నమ్మకం వ్యాప్తికి కారణమైంది. శుభప్రదంగా భావించే ఈకను పుస్తకాల్లో ఉంచుకోవడం వల్ల విద్యాభివృద్ధి కలుగుతుందని చాలామంది విశ్వసించేవారు. ముఖ్యంగా విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలలో నెమలి ఈకను ఎంతో జాగ్రత్తగా భద్రపరచేవారు. దీంతో ఈక పెరుగుతుందనే కథ కూడా సహజంగానే పిల్లల్లో ప్రాచుర్యం పొందింది. నేటి సాంకేతిక యుగంలో ఈ నమ్మకం శాస్త్రీయంగా సరైనది కాదని తెలిసినా, నోట్‌బుక్‌లో నెమలి ఈకను దాచిపెట్టి ప్రతిరోజూ చూసే ఆ ఉత్సాహం మాత్రం చాలా మందికి ఇప్పటికీ మధురమైన బాల్య జ్ఞాపకంగానే మిగిలి ఉంది. చిన్న చిన్న ఆశ్చర్యాలతో నిండిన ఆ రోజులను గుర్తు చేసే అందమైన జ్ఞాపకాలలో నెమలి ఈక కథ కూడా ఒకటిగా నిలిచిపోయింది.

# బచ్చలికూరలో బలానికి బాట

- పోషకాలతో నిండిన ఆకుకూర
- జీర్ణక్రియకు సహజ మిత్రం
- ఆరోగ్యాన్ని కాపాడే బచ్చలికూర

***డెస్క్, 29 మే :*** గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తృతంగా ఉపయోగించే



ఆకుకూరల్లో బచ్చలికూర ఒకటి. రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఈ ఆకుకూరలో అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. తరచూ ఆహారంలో బచ్చలికూరను చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బచ్చలికూరలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు కూడా లభిస్తాయి. రక్తహీనత సమస్యను తగ్గించడంలో ఈ ఆకుకూర సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో రక్తం ఉత్పత్తి కావడానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఆకుకూరలో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి బచ్చలికూర మంచి ఆహారంగా పరిగణిస్తారు. కడుపు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఇది సహజంగా తోడ్పడుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఎముకల ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం బచ్చలికూరలో సమృద్ధిగా లభిస్తుంది. చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు ఈ ఆకుకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అదనపు ప్రయోజనాలు పొందవచ్చు. శరీరానికి బలం, శక్తిని అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. బచ్చలికూరలో ఉండే ప్రతిఆక్సీకరణ గుణాలు శరీరంలోని కణాలను రక్షించడంలో తోడ్పడతాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలను అందించే ఈ ఆకుకూరను వారంలో పలుమార్లు ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రకృతి ప్రసాదించిన పోషకాల నిలయమైన బచ్చలికూరను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చు. రుచికరమైన వంటకాలతో పాటు ఆరోగ్య రక్షణను అందించే ఈ ఆకుకూర ప్రతి ఇంటి వంటగదిలో ఉండాల్సిన ముఖ్యమైన ఆహార పదార్థంగా నిలుస్తోంది.

# ఇథనాల్ పెట్రోల్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, మే 29**




దేశంలో పెట్రోల్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ మిశ్రమ పెట్రోల్‌ను దశలవారీగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వాహనాల సామర్థ్యం, ఇంజిన్ అవసరాలను బట్టి ఈ ఇంధనాన్ని వివిధ రకాలుగా విక్రయించనున్నారు. ఇందులో భాగంగా ఈ20, ఈ22, ఈ25, ఈ30 వంటి పలు ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ రకాలను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.ప్రస్తుతం దేశంలోని అనేక పెట్రోల్ బంకుల్లో ఈ20 పెట్రోల్ అందుబాటులో ఉండగా.. ఇకపై మరిన్ని మిశ్రమాలను కూడా మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఇందుకోసం ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియంతో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు జియో–బీపీ, నయారా ఎనర్జీ, షెల్ వంటి కంపెనీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను వినియోగదారులు సులభంగా గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక లేబుళ్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఇంధన పంపిణీ యంత్రాలపై ఎంత శాతం ఇథనాల్ మిశ్రమం ఉందో స్పష్టంగా ప్రదర్శించనున్నారు. దీంతో వాహనదారులు తమ వాహనానికి అనుకూలమైన ఇంధనాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది.భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశంగా కొనసాగుతోంది. అయితే అవసరమైన ముడి చమురులో అధిక భాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో నెలకొంటున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధనాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ క్రమంలో ఇథనాల్ మిశ్రమ పెట్రోల్‌ను విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించింది.

ఇథనాల్ వినియోగం వల్ల కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఉపయోగపడనుంది. అయితే అధిక ఇథనాల్ మిశ్రమం ఉన్న పెట్రోల్ వాడితే వాహన మైలేజ్ తగ్గుతుందా? ఇంజిన్ పనితీరుపై ప్రభావం ఉంటుందా? అనే సందేహాలు వాహనదారుల్లో ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం మాత్రం స్పష్టత ఇచ్చింది. ఈ20 వంటి ఇంధనాలు వాహన పనితీరును మెరుగుపరుస్తాయని, మైలేజ్‌పై పెద్దగా ప్రభావం ఉండదని చెబుతోంది.భవిష్యత్తులో బ్రెజిల్ తరహాలో భారతదేశంలో కూడా వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ ఇథనాల్ మిశ్రమాలతో కూడిన ఇంధనాలను ఎంచుకునే పరిస్థితి ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల దేశీయంగా చెరకు, ధాన్యాల ఆధారిత ఇథనాల్ ఉత్పత్తి పెరిగి రైతులకు కూడా లాభం చేకూరుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.ఇక దిగుమతుల భారం తగ్గడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊరట లభించనుంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగినా దేశీయంగా దాని ప్రభావం కొంత మేర తగ్గే అవకాశం ఉంటుంది. పెట్రోల్, డీజిల్‌కు ప్రత్యామ్నాయ ఇంధనాల అభివృద్ధిపై ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో.. రాబోయే రోజుల్లో భారత ఇంధన రంగంలో భారీ మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

THARANGALU DAILY NEWS
శనివారం, 30 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# బాధిత కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

- రూ. 5వేలు అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్
- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి







**రాయపర్తి, మే 29,తరంగాలు** : బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి సూరయ్య కూతురు సుస్మిత కు ఇటీవల చిన్న పాప జన్మించింది.చిన్న పాప ఇటీవల అనారోగ్యంతో హన్మకొండ అమృత పిల్లల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా, హాస్పిటల్ లో పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబనికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

- 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మే 29,తరంగాలు** : ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య శ్రీనివాస్ భార్య భూక్య సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,స్థానిక సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, పార్టీ ముఖ్య నాయకులు బాలాజీ, యకూబ్, నరసింహ, గిరి, దుగ్లా, మాంజి, రమేష్, సుమన్, యూత్ నాయకులు, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థపై ఆర్‌బీఐ ధీమా




**ముంబై, మే 30 తరంగాలు** :
అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న ఆర్థిక అనిశ్చితులు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, వాతావరణ మార్పుల ప్రభావం వంటి సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మౌలిక అంశాలు బలంగా ఉన్నాయని భారత రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. దేశీయ బ్యాంకింగ్ రంగం, కార్పొరేట్ రంగం స్థిరంగా ఉండటంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతుండటంతో దేశ ఆర్థికాభివృద్ధికి పెద్దగా ఇబ్బందులు ఉండబోవని ఆర్‌బీఐ తన తాజా వార్షిక నివేదికలో పేర్కొంది.శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్‌బీఐ పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగుతున్నప్పటికీ భారత్ అభివృద్ధి పథంలోనే ముందుకు సాగుతుందని అంచనా వేసింది. ముఖ్యంగా దేశీయ వినియోగం, మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరణ భారత వృద్ధికి కీలక బలంగా మారుతున్నాయని పేర్కొంది.ఆర్‌బీఐ నివేదిక ప్రకారం.. కార్పొరేట్ రంగం లాభదాయకంగా కొనసాగుతుండటం, బ్యాంకింగ్ రంగంలో నిరర్థక ఆస్తుల భారం తగ్గడం, రుణాల వృద్ధి స్థిరంగా ఉండటం దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ఆర్థిక చక్రాన్ని ముందుకు నడిపిస్తున్నాయని తెలిపింది.అయితే ఈ ఏడాది ఆర్థికాభివృద్ధిపై అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉండే అవకాశం ఉందని ఆర్‌బీఐ హెచ్చరించింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపే అవకాశముందని పేర్కొంది. ఈ కారణంగా ప్రపంచ ఆర్థికాభివృద్ధి కొంత మందగించే అవకాశం ఉన్నప్పటికీ.. భారత్‌పై దాని ప్రభావం పరిమితంగానే ఉండొచ్చని అంచనా వేసింది.భారత్ ఇతర దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు, సరఫరా గొలుసుల విస్తరణ, తయారీ రంగానికి లభిస్తున్న ప్రోత్సాహం వంటి అంశాలు దేశ ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు తీసుకురానున్నాయని నివేదికలో పేర్కొన్నారు. ప్రపంచ కంపెనీలు భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా చూడటం కూడా దేశానికి దీర్ఘకాలిక లాభాలను తీసుకురాగలదని విశ్లేషించింది.వ్యవసాయ రంగంపై కూడా ఆర్‌బీఐ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వ్యవసాయ ఉత్పాదకత కొంత తగ్గే అవకాశం ఉందని తెలిపింది. అయితే వానాకాలం రెండో దశలో హిందూ మహాసముద్ర పరిస్థితులు అనుకూలిస్తే ఎల్‌నినో ప్రభావం తగ్గవచ్చని అంచనా వేసింది. దేశంలో తగినంత ధాన్య నిల్వలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉండటంతో ఆహార భద్రతపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని పేర్కొంది.పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ఎరువులు, ముడి సరకుల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని ఆర్‌బీఐ వెల్లడించింది. అయినప్పటికీ భారత్ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఎరువుల సరఫరాను కొనసాగిస్తున్నందున రైతులకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని తెలిపింది. ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉండే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.ఇక 2026 నుంచి 2031 మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని 4 శాతం పరిధిలో నిలబెట్టే లక్ష్యంతో ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నాయని నివేదికలో వెల్లడించింది. అదే సమయంలో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాలను మరింత బలోపేతం చేయడంతో పాటు దేశీయ రిటైల్ రంగంలో డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తరించే యోచనలో ఉన్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది.ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితులు కొనసాగుతున్న వేళ.. భారత ఆర్థిక వ్యవస్థపై ఆర్‌బీఐ వ్యక్తం చేసిన ఈ ధీమా ఇప్పుడు ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

# కామ్రేడ్ భాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్







- తక్షణ సాయంగా క్వింటా బియ్యాన్ని పంపించిన సమ్మి గౌడ్ చిలువేరు
- ప్రజల కోసం పోరాడిన నాయకుడి కుటుంబానికి తోడుగా నిలిచిన వ్యక్తి సమ్మిగౌడ్
- సామల నర్సయ్య
- పార్టీలకు అతీతంగా సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం
- బండ్లపల్లి వెంకటేశ్వర్లు సిపిఐఎం నాయకులు

**మహబూబాబాద్, మే 29,తరంగాలు** : కేసముద్రం సిపిఐఎం న్యూ డెమోక్రసీ నాయకుడు, భారత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.తన స్వగ్రామం ఈదుల పూసపల్లి లో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, కార్మికుల హక్కుల సాధనలో నిరంతరం పోరాడిన భాస్కర్ రెడ్డి మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.భాస్కర్ రెడ్డి కుటుంబ పరిస్థితిని పార్టీ జిల్లా నాయకుడు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో సమ్మి గౌడ్ అందుబాటులో లేకపోయినా, విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున భాస్కర్ రెడ్డి కుటుంబానికి తక్షణ సహాయం కింద ఒక క్వింటా బియ్యాన్ని పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐఎం నాయకులు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రజల కష్టసుఖాల్లో స్పందిస్తూ సహాయం చేయడం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ప్రత్యేకత అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు వెంటనే అండగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనం అని,సమ్మి గౌడ్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకుడు కామ్రేడ్ షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.


# కరోనా అనంతరం చాలా మందికి వస్తున్న కొత్త ఆరోగ్య సమస్య బ్రెయిన్ ఫాగ్ ఏంటిది

కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఒక విచిత్రమైన మానసిక సమస్యను ఎదుర్కొంటున్నారు. పని చేస్తున్నప్పుడు, చదువుతున్నప్పుడు లేదా సాధారణ రోజువారీ పనులు చేస్తూ కూడా ఏకాగ్రత కోల్పోవడం, ఏదో మర్చిపోవడం, ఆలోచనలు స్పష్టంగా లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయి. గదిలోకి ఎందుకు వెళ్లామో మరిచిపోవడం నుంచి మాట్లాడుతున్న విషయాన్ని మధ్యలోనే మర్చిపోవడం వరకు ఈ సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. నిపుణులు దీనిని బ్రెయిన్ ఫాగ్ గా పేర్కొంటున్నారు. కరోనా తర్వాత జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఒత్తిడి, అధిక డిజిటల్ వినియోగం వంటి కారణాలతో ఈ సమస్య పెరిగిందని చెబుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో ఉద్యోగాలు, చదువు, సమావేశాలు, స్నేహితులతో మాట్లాడటం అన్నీ ఆన్‌లైన్‌కే పరిమితమయ్యాయి. దీంతో రోజంతా స్క్రీన్‌ల ముందే గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకేసారి అనేక పనులు చేయడం, వరుసగా నోటిఫికేషన్లు రావడం, నిరంతరం వర్చువల్ మీటింగ్స్‌లో పాల్గొనడం వల్ల మెదడుకు విశ్రాంతి దొరకలేదు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి క్రమంగా ఏకాగ్రత తగ్గడానికి దారితీసిందని నిపుణులు చెబుతున్నారు.

### నిద్ర సమస్యలు.

పని, వ్యక్తిగత జీవితాల మధ్య గీతలు చెదిరిపోవడంతో నిద్రించే సమయాలు కూడా పూర్తిగా మారిపోయాయి. రాత్రిళ్లు ఆలస్యంగా మేల్కొని ఉండటం, తగిన నిద్ర లేకపోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం దెబ్బతింటున్నాయి.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యహరించండి



**వరంగల్ మహబూబాబాద్, మే 29,తరంగాలు**

పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, సాధరణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణీతో వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను అదేశించారు. నెల నేర సమీక్షా సమావేశంలో భాగం కిట్స్ కళాశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజర్ కావాలని. ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనఖీ చేయాల్సి వుంటుంది. ఇదే సందర్భంగా వారి స్థితిగతులపై కుడా అరా తీయాలని, తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని. నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మూయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని, ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మూయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని. రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ వుండే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలింగ్




నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని.పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించాను. అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో వుండాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో పెట్రొలింగ్ వాహనాల పనితీరును అధికారులు సమీక్షా జరపాలని, మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు.

ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# బీజేపీ ఓటర్ల జాబితాలతో ప్రమాదకర రాజకీయాలు చేస్తోంది



- ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలి
- ఓటు చోరీ ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలి
- సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మా లక్ష్యం
- ఎల్ ఏ లు,బి ఎల్ ఓ లు కలిసి డోర్ టు డోర్ ప్రచారం చేపట్టాలి
- ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు
- రాహుల్ గాంధీ ఓటు చోరీపై పోరాడుతున్నారు
- బీజేపీ కుట్రలను క్షేత్ర స్థాయిలో తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ ప్రతినిధి, మే 29,తరంగాలు** : ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో గెలవలేని ప్రమాదకర పరిస్థితులను



బీజేపీ తీసుకొచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యం, ఓటు చోరీ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత బూత్ స్థాయి నాయకులపై ఉందని ఎంపీ పేర్కొన్నారు.పరకాల ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,మహ్మద్ అయూబ్ తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్ ప్రక్రియ, ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు తరచూ నివాస ప్రాంతాలు మార్చడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతోందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో సర్ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు. గతంలో 2002లో నిర్వహించిన సర్ ప్రక్రియ మళ్లీ 2026లో చేపడుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు దీన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబాన్ని మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్ల గుర్తింపు, మారిన ఓటర్ల వివరాల సవరణ, అనుమానాస్పద నమోదుల పరిశీలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో సర్ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. "మన ఓటును మనమే కాపాడుకోవాలి. ప్రతి బి ఎల్ ఏ ఒక సైనికుడిలా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. బూత్ లెవల్ ఏజెంట్లు, బి ఎల్ ఓ లతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు అని అన్నారు. ఇప్పటికే డివిజన్‌ల వారీగా ఇన్‌చార్జిలను నియమించామని, రేపటి నుంచి బూత్ స్థాయి కన్వీనర్లు, ఏజెంట్లు, ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి బి ఎల్ ఏ లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేసవిలో తలనొప్పి సమస్య రోజు రోజుకీ ఎక్కువవుతుందా.. అందుకు కారణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

ఎముఝుఎష్ట్రవ । వేసవి వేడి రోజురోజుకీ పెరుగుతున్న కొద్దీ మైగ్రేన్ సమస్యతో బాధపడేవారిలో తలనొప్పి ఎక్కువవుతోంది. అధిక ఉష్ణోగ్రతలు, డీహైడ్రేషన్, ఎండలో ఎక్కువసేపు తిరగడం, నిద్రలేమి వంటి కారణాలు మైగ్రేన్‌ను మరింత తీవ్రమయ్యేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్ని సాధారణ జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించడం ద్వారా మైగ్రేన్ దాడులను కొంతవరకు నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. వేసవిలో మైగ్రేన్‌కు ప్రధాన కారణాలుగా భోజనం మానేయడం, సరైన నిద్ర లేకపోవడం, అధిక ఒత్తిడి, రాత్రివేళల్లో ఎక్కువసేపు మొబైల్ లేదా కంప్యూటర్ స్క్రీన్ చూడడం, ఎండలో ప్రయాణాలు చేయడం, ప్రాసెస్డ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వంటి అంశాలు ఉంటున్నాయి. కొంతమందిలో చాక్లెట్, చీజ్ వంటి ఆహారాలు కూడా ట్రిగ్గర్‌గా పనిచేస్తాయని చెబుతున్నారు.

### వేళకు భోజనం చేయాలి..

మైగ్రేన్ బాధితులు భోజన సమయాలను కచ్చితంగా పాటించడం చాలా ముఖ్యం. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఒకే సమయాల్లో తీసుకోవడం మంచిది. భోజనం మానేయడం వల్ల తలనొప్పి ముదిరే అవకాశముంటుంది. శరీరంలో నీటి లోపం లేకుండా చూసుకోవడం కూడా అత్యంత అవసరం. రోజుకు కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగాలి. గుండె లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీటి పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం మైగ్రేన్ నియంత్రణలో సహాయపడుతుంది. టోఫు, పనీర్, క్వినోవా, బాదం, పప్పులు, గుడ్లు, శనగలు, గ్రీక్ యోగర్ట్ వంటి పదార్థాలను ఆహారంలో చేర్చాలి. సాచ్యురేటెడ్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్‌ను తగ్గించడం మంచిది. ఇవి మైగ్రేన్ దాడులను పెంచే అవకాశం ఉంటుంది.

### టీ, కాఫీలకు బదులు వీటిని సేవించాలి

ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగకూడదు. వీలైతే వాటి బదులుగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. రోజూ ఆరు నుంచి పది గుమ్మడి గింజలు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉంటుంది. అలాగే రోజుకు సుమారు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పండ్ల రసాల కంటే పూర్తి పండ్లనే తినడం మంచిది. అదనంగా చక్కెర కలిపిన శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్, మద్యం వంటి వాటిని దూరంగా ఉంచాలి. అధిక చక్కెర కూడా మైగ్రేన్‌కు కారణమవుతుంది, అందుకే చాక్లెట్, చీజ్ వంటి పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి.

### వ్యాయామం కూడా ముఖ్యమే..

ఆహారంతో పాటు వ్యాయామం కూడా మైగ్రేన్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. నడక, జాగింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్, జుంబా వంటి శారీరక చలనం ఉన్న కార్యకలాపాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మైగ్రేన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని హెచ్చరిక సంకేతాలను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. తలనొప్పితో పాటు చూపు సమస్యలు, జ్వరం, మెడ బిగుసుకుపోవడం,

(సంపాదకీయం)

## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రమాదాల పెరుగుదల ఆందోళనకరం
- నియమాల పాటింపే ప్రాణ రక్షణ
- అవగాహనతోనే సురక్షిత ప్రయాణం



**డెస్క్, 29 మే ,తరంగాలు** ఆధునిక కాలంలో రవాణా వ్యవస్థ ప్రజల జీవితంలో కీలక భాగంగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరాల వరకు ప్రతి రోజు కోట్లాది మంది రోడ్లపై ప్రయాణిస్తున్నారు. అభివృద్ధి, ఆర్థిక పురోగతి, సామాజిక అనుసంధానానికి రహదారులు వెన్నెముకలా నిలుస్తున్నాయి. అయితే రహదారుల వినియోగం పెరిగిన కొద్దీ రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండగా, లక్షలాది మంది గాయాల పాలవుతున్నారు. ఈ పరిస్థితి రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేస్తోంది. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఒకటి. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్లలో మాట్లాడటం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి చర్యలు అనేక ప్రమాదాలకు దారితీస్తున్నాయి. కొందరు డ్రైవర్లు తమ నైపుణ్యంపై అతివిశ్వాసంతో వ్యవహరిస్తూ ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారు. కొన్ని క్షణాల నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం విషాదంలో ముంచే ప్రమాదం ఉందనే విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి.రోడ్డు భద్రతలో వాహనదారులతో పాటు పాదచారుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది. జీబ్రా క్రాసింగ్‌లు ఉపయోగించకపోవడం, నిర్దేశిత ప్రాంతాలు కాకుండా రోడ్లు దాటడం, ట్రాఫిక్ సంకేతాలను పట్టించుకోకపోవడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పాదచారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. రహదారి అందరిదీ అనే భావనతో పరస్పర గౌరవం, సహకారంతో వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలుగుతాం. యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు అత్యంత అవసరం. వేగంగా వాహనాలు నడపడం, విన్యాసాలు చేయడం, సామాజిక మాధ్యమాల కోసం ప్రమాదకర వినోదాలకు పాల్పడటం ఇటీవల ఎక్కువగా కనిపిస్తోంది. ఇది కేవలం వారి ప్రాణాలకే కాదు, ఇతరుల భద్రతకు కూడా ముప్పుగా మారుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించాల్సిన అవసరం ఉంది.రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తుంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ కట్టుకోవడం తప్పనిసరి. అయినప్పటికీ చాలా మంది ఈ భద్రతా చర్యలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ చిన్న జాగ్రత్తలే ప్రాణాలను కాపాడగలవన్న విషయం అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. చట్ట భయంతో కాకుండా స్వీయ భద్రత కోసం ఈ నియమాలను పాటించే సంస్కృతి పెరగాలి. ప్రభుత్వాలు కూడా రహదారి భద్రత కోసం నిరంతరం చర్యలు తీసుకోవాలి. మెరుగైన రోడ్లు, స్పష్టమైన సూచిక బోర్డులు, సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అలాగే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బాధ్యతాయుత ప్రవర్తనను ప్రోత్సహించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.రోడ్డు ప్రమాదాలు కేవలం వ్యక్తిగత నష్టానికే పరిమితం కావు. ఒక ప్రమాదం కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా దెబ్బతీస్తుంది. కుటుంబ పెద్దను కోల్పోయిన ఎన్నో కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోతుంటాయి. దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రమాదాల ప్రభావం ఉంటుంది. వైద్య ఖర్చులు, ఉత్పాదకత తగ్గుదల, ఆస్తి నష్టం వంటి అనేక సమస్యలు సమాజంపై భారం పెంచుతాయి. అందువల్ల రోడ్డు భద్రతను ప్రజా ఆరోగ్య సమస్యగా కూడా చూడాల్సిన అవసరం ఉంది. సురక్షితమైన రహదారులు నిర్మించడం మాత్రమే సరిపోదు. వాటిని బాధ్యతాయుతంగా వినియోగించడం కూడా అంతే ముఖ్యం. ట్రాఫిక్ నియమాలను గౌరవించడం, ఇతరుల హక్కులను గుర్తించడం, ఓపికతో ప్రయాణించడం, భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావచ్చు. రోడ్డు భద్రత అనేది ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతర సామాజిక బాధ్యత. ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అప్పుడే రహదారులు అభివృద్ధికి మార్గాలుగా నిలుస్తాయి గానీ, విషాదాలకు వేదికలుగా మారవు.